www.aksharadarbar.com
శనివారం 29, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :126 | పేజీలు : 04 | వెల : 05

పనుల్లో వేగం పెంచాలి

- రాష్ట్ర మంత్రి సీతక్క
- మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

03

మొండి చెయ్యి!

- కడియం, దానం, పోచారానికి మంత్రివర్గంలోకి నో ఛాన్స్..!
- కాంగ్రెస్ నుంచి గెలిచినోళ్లకే కేబినెట్‌లో స్థానం..
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో కలకలం
- బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల ఆశలు గల్లంతు

04

బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల ఆశలు గల్లంతయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు కారు దిగితూ కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ టికెట్ పై పోటీచేసి గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్ , కాలే యాదయ్య హస్తం గూటికి చేరారు. మరికొందరు ఎమ్మెల్యేలు అదే బాటలో కాంగ్రెస్ లో చేరేందుకు రెడీగా ఉన్నారన్న వార్తలొస్తున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ లో చేరుతున్న ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ అవుతున్నాయి. కాంగ్రెస్ బీఫాంపై గెలిచిన వారికే మంత్రివర్గంలో చోటు ఉంటుంది అంటూ రేవంత్ స్పష్టం చేయడంతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల్లో కలవరం మొదలైంది. – అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

హెరిటేజ్ సిటీగా వరంగల్

హైదరాబాద్‌తో సమానంగా నగరాభివృద్ధి

- ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయాలి
- నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్ టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండాలి
- నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి
- వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- సూపర్ స్పెషాలిటీ దవాఖాన పనుల పరిశీలన
- ఆర్ అండ్ బీ అధికారుల తీరుపై ఆగ్రహం..
- గడువులోగా పనులు పూర్తిచేయాలని ఆదేశం
- మొక్క నాటి వన మహోత్సవం ప్రారంభించిన సీఎం

02

హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై హన్మకొండ కలెక్టరేట్ లో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతోపాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై యంత్రాంగానికి సీఎం దిశానిర్దేశం చేశారు. ఈసంద ర్భంగా సీఎం మాట్లాడుతూ.. వరంగల్ కు ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్ టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఏర్పాటు చేయాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై ఇక నుంచి ప్రతీ 20 రోజులకోసారి ఇంచార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని రేవంత్ అదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. – హైదరాబాద్, అక్షర దర్బార్ ప్రత్యేక ప్రతినిధి

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మంత్రులు ,ఎమ్మెల్యేలతో కలిసి మొక్కను నాటుతున్న సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌తో సమానంగా నగర అభివృద్ధి
- ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు భూసేకరణ పూర్తి చేయాలి
- నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండాలి
- నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి
- వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష
- సూపర్ స్పెషాలిటీ దవాఖాన పనుల పరిశీలన
- అధికారుల తీరుపై ఆగ్రహం.. గడువులోగా పనులు పూర్తిచేయాలని ఆదేశం
- మొక్క నాటి వన మహోత్సవం ప్రారంభించిన సీఎం

హెరిటేజ్ సిటీగా వరంగల్

అక్షర దర్బార్, వరంగల్ ప్రత్యేక ప్రతినిధి :

హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై హన్మకొండ కలెక్టరేట్‌లో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతోపాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై యంత్రాంగానికి సీఎం దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వరంగల్‌కు ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఏర్పాటు చేయాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై ఇక నుంచి ప్రతీ 20 రోజులకోసారి ఇంచార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని రేవంత్ అదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసాఇచ్చారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రిల ఆదేశించారు.

మొక్కలు నాటిన ముఖ్యమంత్రి..

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఆవరణలో వజ్రోత్సవ వన మహోత్సవ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మంత్రులు సీతక్క, కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... వజ్రోత్సవ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం కోసం అటవీ అధికారులకు పలు సూచనలు చేశారు. వన మహోత్సవాన్ని జాతీయ ప్రాముఖ్యతగల అంశంగా 1950వ సంవత్సరంలో అప్పటి వ్యవసాయ మంత్రి మున్షీ ప్రకటించారని గుర్తుచేశారు. అప్పటి నుంచి ప్రతీ సంవత్సరం జూలై మొదటి వారంలో ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పథకం కింద ఈ ఏడాది 20.2 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని, నాటిన ప్రతీ మొక్కను బతికంచాలని సూచించారు.

అధికారులపై ఆగ్రహం..

హన్మకొండలోని సెంట్రల్ జైలు ఆవరణలో నిర్మితమవుతున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ దవాఖానను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై అధికారులపై సీఎం ఆగ్రహం వ్క్తంచ◌ేశారు. ఎలాంటి అప్రూవ్ లేకుండా రూ.1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్లకు ఎలా పెంచారని ప్రశ్నించారు. కేవలం మౌఖిక ఆదేశాలతో రూ.626 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిబంధనలకు విరుద్ధంగా అంచనా వ్యయం పెంచారని, నిర్మాణ వ్యయంపై పూర్తిస్థాయి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయాల్సిందేనని నిర్మాణ సంస్థకు సీఎం తేల్చి చెప్పారు. సాయంత్రం హంటర్ రోడ్డులో నూతనంగా నిర్మించిన ప్రైవేట్ దవాఖానను సీఎం ప్రారంభించారు. అనంతరం హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు.

సీఎంకు ఘన స్వాగతం..

హైదరాబాద్ నుండి వరంగల్ జిల్లా గీసుకొండ మండల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా శనివారం మధ్యాహ్నం 1:15 గంటలకు చేరుకున్నారు. హెలికాప్టరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ చేరుకోగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, ప్రభుత్వ విప్ రాంచంద్రు నాయక్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, కడియం శ్రీహరి, నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, మురళీనాయక్, యశశ్విని మామిడాల, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తదితరులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

అక్షర దర్బార్, నర్సంపేట : టెక్స్ టైల్ పార్క్ నిర్మాణంతో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నర్సంపేటలో జరిగిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ.. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తామని గత ప్రభుత్వం రైతుల వద్ద సేకరించిన వందల ఎకరాల భూమి నిరుపయోగంగా మారిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి కల్పించి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం సంగెం, గీసుకొండ మండలాల పరిధిలోని సుమారు 1300 ఎకరాల భూమిని టెక్స్ టైల్ పార్కు కోసం సేకరించి ఎనిమిదేళ్లు గడుస్తోందని, ఇప్పటి వరకు ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పలేదని ఆరోపించారు. భూమి కోల్పోయిన రైతులు జీవనాధారం కోల్పోయారని, భూ సేకరణ చట్టం సరిగ్గా అమలు చేయకుండా నిర్వాసితులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. భూనిర్వాసితులకు చట్ట ప్రకారం రావాల్సిన పరిహారం, ఉపాధి, నివాసం కల్పించి పరిశ్రమలకు ఉపయోగం లేని భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్

అక్షర దర్బార్, హన్మకొండ: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఉదయం క్యాంప్ ఆఫీసులో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పెండింగులో ఉన్న రూ.7 వేల కోట్ల పైచిలుకు నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్సు పూర్తి చేసిన వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదని, ఉన్నత చదువులకు, ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందన్నారు. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తక్షణం సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, మాలోతు శ్రీనివాస్, శివ నక్కల హేమంతు పాల్గొన్నారు.

కలెక్టరేట్ నిర్మాణ పనులపై అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

- రాష్ట్ర మంత్రి సీతక్క
- మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

పనుల్లో వేగం పెంచాలి

ములుగు : ములుగు జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అవసరమైతే అదనపు వర్కర్స్ తో పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలన్నారు. నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా మెడికల్ కళాశాలలో ఎన్ని కోర్స్ లు అందుబాటులో ఉంటాయి, ఎంత మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది, వారికి అందించే సదుపాయాలు ఎలా ఉంటాయి అనే అంశాలను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ఆర్ అండ్ బి అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న పవన్ కల్యాణ్

అంజన్న సన్నిధిలో
జనసేనాని

కొండగట్టులో పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు

ఏపీ డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. శని వారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎన్నికల ముందు వారాహి వాహనానికి పూజలు చేసిన పవన్ కల్యాణ్ ముడుపులు కట్టారు. ఆ మొక్కులు తీర్చుకునేందుకు ఇవాళ హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో జగిత్యాల జిల్లా కొండగ ట్టుకు వెళ్లారు. దర్శనానికి వెళ్లే దారిపొడువునా అభిమానులు ఘన స్వాగతం పలికారు. శామీర్‌పేట్ మండలం తుర్కపల్లి వ ద్ద జనసేన కార్యకర్తలు, అభిమానులు గజమాలతో సత్కరించా రు. లోతుర్కపల్లి గ్రామం వద్ద అభిమానులకు కార్యకర్తలకు ప వన్ కళ్యాణ్ అభివాదం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యా ణ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ, జనసేన పార్టీ కలిసి ప ని చేస్తాయని అన్నారు. తెలంగాణలో జనసేన కార్యకర్తలకు అభిమానులకు ఉద్యమకారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

టెక్స్ టైల్ పార్కును
సందర్శించిన సీఎం

అక్షర దర్బార్, సంగెం : సంగెం, గీసు గొండ మండలాల్లో ఏర్పాటైన టెక్స్ టైల్ పార్క్ ను శనివారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి సందర్శించారు. పార్కులో వన మహోత్సవం లోగోను ఆవిష్కరించి మొక్కలు నాటి వన మ హోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురే ఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు రాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర రావు, జంగా రాఘవ రెడ్డి, గీసుగొండ, సంగెం మండలాల ఎంపీపీలు సౌజన్య, కళావతి-నరహరి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న మంత్రి సురేఖ, ఎంపీ కావ్య

ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ మంగా బాలాజీ నాయక్

బాలుడి ఆపరేషన్ ఖర్చుల కోసం
ఆర్థిక సహాయం

- నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన చక్రతండా మాజీ సర్పంచ్ బానోత్ మంగాబాలాజీ నాయక్
- ఖమ్మం ఆసుపత్రిలో పరామర్శించి రూ.10 వేలు అందజేత

అక్షర దర్బార్,గూడూరు : కుమారుడి అనారోగ్యంతో సతమతమవుతున్న కుటుంబానికి గూడూరు మండలంలోని చక్రతండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బానోతు మంగాబాలాజీనాయక్ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. చక్రతండా గ్రామానికి చెందిన బానోతు యాకూబ్ కుమారుడు దీక్షిత్ పుట్టినప్పటి నుంచి తలసే మియా వ్యాధితో బాధపడుతున్నాడు. నెల నెలా బాలుడి వైద్యానికి ఖర్చులు రూ.30 నుంచి రూ.40 వేల వరకు అవుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు మోయలేని భారంగా మారింది. ఇంతలోనే ఆ బాలుడికి మరో సమస్య ఎదురైంది. కడుపులో కణితి లాంటిది తయారవడంతో వైద్యులు ఆపరేషన్ చేసి తొలగించారు. ఈ క్రమంలో ఆర్థిక భారంతో ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబాన్ని చూసి చలించి మంగా బాలాజీనాయక్ ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడిని శనివారం పరామర్శించారు. అంతేకాకుండా వైద్య ఖర్చుల కోసం తన వంతు సాయంగా రూ.10 వేలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

మాజీ ఎంపీ
రమేశ్ రాథోడ్ కన్నుమూత

ఆదిలాబాద్ : సీనియర్ రాజకీయ నేత, ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.. వెంటనే కుటుంబస భ్యులు హైదరాబాద్ ఆస్పత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలోనే తుది శ్వాస విడిచారు. రమేష్ రాథోడ్ మరణంపై రాజకీయ ప్రముఖులు సంతాపాన్ని తెలియజేశారు. రమేష్ రాథోడ్ ప్రస్తుతం బీజేపీలో కొనసాగుతు న్నారు. 2009లో టీడీపీ నుంచి ఆదిలాబాద్ ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. అలాగే ఆయన జెడ్పీ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా టీడీపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. అనంతర పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరి 2018లో ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓడి పోయారు. 2019లో ఆదిలాబాద్ ఎంపీగా ఎంపీగా పోటీ చేయగా ఓటమి ఎదురైంది. ఆ తర్వాత రమేష్ రాథోడ్ బీజేపీలో చేరారు. గతేడాది తెలంగాణ ఎన్నికల్లో ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు.

ఎంబీబీఎస్ అర్హత పరీక్షల
నిర్వహణ రాష్ట్రాలకు ఇవ్వాలి

నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల ఇంద్ర దేవ్

అక్షర దర్బార్, నర్సంపేట : ఎంబీబీఎస్ అర్హత పరీక్షలను నిర్వహించే అధికారం రాష్ట్రాలకు ఇవ్వాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల ఇంద్ర దేవ్ డిమాండ్ చేశారు. శనివారం నర్సంపేట పార్టీ కార్యాల యంలో జరిగిన సమావేశంలో ఇంద్ర దేవ్ మాట్లాడుతూ.. ఎంబీబీఎస్, ఇతర వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీసీ ఎంట్రన్స్ లో అవకతవకలు జరగాయనే ఆరోపణలకు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నీట్ పరీక్ష లీకేజ్ కి బాధ్యత వహిస్తూ ఎన్టీఏ ఛైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

నదిలో మునిగిన యుద్ధ ట్యాంకర్

ఐదుగురు భారత సైనికులు మృతి

అక్షర దర్బార్, న్యూఢిల్లీ: ఇండియన్ ఆర్మీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సైనిక విన్యాసాలు నిర్వహిస్తుండగా ఓ యుద్ధ ట్యాంక్ నదిలో మునిగి పోయింది. ఈ ఘటనలో ఒక జూనియర్ కమిషన్డ్ అధికారి (జేసీఓ)తో సహా ఐదుగురు సైనికులు మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ లోని దౌలత్ బెగ్ ఓల్డీ ప్రాంతంలోని మందిర్ మోర్హ్ వద్ద టి-72 ట్యాంక్ లో సైనికులు నదిని దాటుతుండగా నీటి మట్టం అకస్మాత్తుగా పెరిగింది. వరద ఉధృతికి ట్యాంక్ మునిగిపోగా అందులోని జవాన్లు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

- కాంగ్రెస్ నుంచి గెలిచినోళ్లకే కేబినెట్‌లో స్థానం..
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో కలకలం

కడియం, దానం, పోచారంలకు మంత్రివర్గంలోకి

నో ఛాన్స్!

మొండి చెయ్యి !

బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల ఆశలు గల్లంతు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల ఆశలు గల్లంతయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు కారు దిగితూ కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ టికెట్‌పై పోటీచేసి గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌కుమార్, కాలే యాదయ్య హస్తంగూటికి చేరారు. మరికొందరు ఎమ్మెల్యేలు అదే బాటలో కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నారన్న వార్తలొస్తున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ అవుతున్నాయి. కాంగ్రెస్ బీఫాంపై గెలిచిన వారికే మంత్రివర్గంలో చోటు ఉంటుంది అంటూ రేవంత్ స్పష్టంచేయడంతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల్లో కలవరం మొదలైంది.

పాపం కడియం..!

బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి.. తన కూతురు కావ్యకు ఎంపీ టికెట్ తోపాటు, మంత్రి పదవి హామీతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారనే వార్తలు వచ్చాయి. దీనికి బలం చేకూరుస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి సైతం కడియం శ్రీహరికి రాజకీయంలో అపార అనుభవం ఉందని, ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని బహిరంగ సభల్లోనే ప్రకటించారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరో మంత్రి పదవి వస్తుందనే చర్చ మొదలైంది. అయితే శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించగా.. కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్న నేతలకు మంత్రి పదవులు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బీఫాంపై గెలిచిన అభ్యర్థులకు మాత్రమే కేబినెట్ విస్తరణలో స్థానం లభిస్తుందని తేల్చిచెప్పడంతో కడియం అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ నుంచి ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు. కడియంకు అవకాశం ఇస్తే ఒకరి మంత్రి పదవి ఊడుతుందనే చర్చ కూడా సాగింది. అయితే ఇప్పుడు కడియంకు అవకాశం లేకపోవడంతో.. మహిళా మంత్రులు ఇద్దరు సెఫ్ జోన్ లోనే ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది.

ఆ ఇద్దరికీ బెర్త్ ఖాయమంటూ వార్తలు !

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ స్పీకర్, ప్రస్తుత బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆయన కొడుకు భాస్కర్‌రెడ్డి ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పోచారం ఇంటికి వెళ్లి ఆహ్వానించి ఇద్దరికీ కాంగ్రెస్ కండువా కప్పారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలిశామని, తమ ప్రభుత్వానికి పెద్దలు అండగా ఉండాలని కోరిన వెంటనే ఆయన కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. రైతుల సంక్షేమంపై పోచారం నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆయన సహకారం తీసుకుంటామన్నారు. అంతేగాక ఢిల్లీ తీసుకెళ్లి పోచారంను అగ్రనేతలకు స్వయంగా పరిచయం చేశారు. దీంతో మంత్రివర్గ విస్తరణలో పోచారం శ్రీనివాస్‌రెడ్డికి బెర్త్ ఖాయమనే వార్తలు చక్కర్లు కొట్టాయి. అదేవిధంగా గ్రేటర్‌లో గట్టిపట్టున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. మంత్రి పదవి హామీతోనే దానం పార్టీ మారారన్న అప్పట్లో ప్రచారం జరిగింది. తాజాగా సీఎం రేవంత్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన, చేరబోతున్న ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో మొండిచెయ్యి తప్పదన్న టాక్ వినిపిస్తోంది.

శీనన్నా.. ఇక సెలవు

కాంగ్రెస్ సీనియర్ నేత ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూత

హైదరాబాద్‌లో గుండెపోటుతో తుదిశ్వాస..

అధికారిక లాంఛనాలతో రేపు డీఎస్ అంత్యక్రియలు

ప్రముఖుల సంతాపం

హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ మాజీ చీఫ్, రాజ్యసభ మాజీ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో తెల్లవారుజామున 3 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారు. ఉమ్మడి ఏపీలో డీఎస్ మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2015లో భారాసలో చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం ఆ పార్టీతో విభేదించి బయటకు వచ్చారు. డీఎస్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో చిన్న కుమారుడు ధర్మపురి అర్వింద్ ప్రస్తుతం భాజపా తరఫున నిజామాబాద్ ఎంపీగా ఉన్నారు. పెద్ద కుమారుడు సంజయ్ గతంలో నిజామాబాద్ మేయర్‌గా పనిచేశారు. డీఎస్ మృతిపట్ల కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ తోఆపాటు పలు పార్టీల ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులతోపాటు ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తంచేశారు. డీఎస్ పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం నిజామాబాద్‌కు తరలించారు. రేపు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

విద్యార్థి రాజకీయాల నుంచి..

1948 సెప్టెంబర్ 27న జన్మించిన డీఎస్.. నిజాం కళాశాల నుంచి డిగ్రీ పూర్తిచేశారు. 1989లో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలోకి దిగిన ఆయన.. నిజామాబాద్ అర్బన్ నుంచి తొలి సారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అనంతరం 1999, 2004లో ఎమ్మెల్యేగా గెలిచారు. 1989 నుంచి 1994 వరకు గ్రామీణాభివృద్ధి, ఐ అండ్ పీఆర్ మంత్రిగా.. 2004 నుంచి 2008 వరకు ఉన్నతవిద్య, అర్బన్ లాండ్ సీలింగ్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2004, 2009 ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షునిగా ఉన్నారు. 2004లో తెరాసతో కాంగ్రెస్ పొత్తులో క్రియాశీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో వైఎస్‌తో కలిసి పనిచేశారు.

కాంగ్రెస్ ముఖ్యులకు సన్నిహతుడిగా..

డీఎస్‌కు ప్రణబ్ ముఖర్జీ తదితర సీనియర్ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. సోనియా గాంధీకి విధేయునిగా గుర్తింపు ఉంది. జైపాల్ రెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డితో మంచి సంబంధాలు ఉన్నాయి. 2013 నుంచి 2015 వరకు శాసనమండలి సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం శాసనమండలిలో విపక్ష నేతగా కొనసాగారు. రెండో సారి ఎమ్మెల్సీగా అవకాశం రాకపోవడంతో అసంతృప్తి చెంది.. 2015లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి తెరాసలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారుగా పనిచేశారు. 2016 నుంచి 2022 వరకు తెరాస రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో భారాసతో విభేదించి.. కాంగ్రెస్ నేతలతో మంతనాలు జరిపి తిరిగి సొంతగూటికి చేరుకున్నారు.

సరికొత్తగా భద్రకాళీ..

- రూ.30 కోట్లతో భద్రకాళి ఆలయ అభివృద్ధికి ప్రణాళిక
- ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం..
- దేవాదాయ, సమాచార పౌర సంబంధాలశాఖ కమిషనర్ హనుమంతరావు
- ఆలయ అభివృద్ధిపై అర్చకులతో చర్చించిన కమిషనర్

పూజల్లో పాల్గొన్న కమిషన్ హనుమంతరావు

వరంగల్ : రూ. 30 కోట్లతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని దేవాదాయ, ధర్మాదాయ, సమాచార పౌర సంబంధాలశాఖ కమిషనర్ హనుమంతరావు వెల్లడించారు. శనివారం వరంగల్ లోని భద్రకాళి ఆలయంలో కమిషనర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కమిషనర్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయం అభివృద్ధిపై కమిషనర్ అర్చకులతో చర్చించారు. ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని అర్చకులు, ఆలయ అధికారులు కమిషనర్ ను కోరారు. ఇందుకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అనంతరం దేవాదాయశాఖ కమిషనర్ మాట్లాడుతూ రూ. 30 కోట్ల నిధులతో భద్రకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అనంతరం ఆలయం పక్కన ఉన్న భూమిని పరిశీలించారు. ఆలయానికి సంబంధించిన అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జగన్, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జే రాములు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కిరణ్మయి, దేవాలయశాఖ డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.